వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, జనవరి 26, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కెనడాలో భారత సంతతి యువకుడి కాల్చివేత

టొరంటో, జనవరి 25 : భారత మూలాలున్న ఒక యువకుడిని కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. బ్రిటిష్ కొలంబియాలోని బర్నబీలో ఈ ఘటన జరిగింది. బీసీ ముఠా సంఘర్షణే ఈ కాల్పులకు కారణమై ఉండవచ్చునని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నెల 22న సాయంత్రం 5.30 గంటలకు బర్నబీలోని కెనడావే 3700 బ్లాక్‌లో 28 ఏండ్ల దిల్‌రాజ్ సింగ్ గిల్‌పై కొందరు కాల్చి చంపారు.






### 2026కు గాను

# 131 మందికి పద్మ అవార్డులు

ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ

ధర్మేంద్ర, అచ్యుతానందన్‌లకు పద్మవిభూషణ్

మమ్ముట్టి, అల్కా యాగ్నిక్, విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్

తెలుగు రాష్ట్రాలకు ఈసారి ప్రత్యేక గౌరవం

న్యూఢిల్లీ, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక పద్మ అవార్డులను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 131 మంది ప్రముఖులకు ఈ ఏడాది పద్మ పురస్కారాలు లభించాయి. ఇందులో 5 మందికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించారు. ఈసారి అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు ఉండగా, 16 మందికి మరణానంతరం పురస్కారాలు ప్రకటించారు. అలాగే విదేశీయులు, ఎన్నారై విభాగంలో ఆరుగురు ఎంపికయ్యారు. కళలు, సామాజిక సేవ,

(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలే సింగరేణి రగడకు కారణం

పార్టీ లోపలే ఉండి కేసీఆర్‌కు ద్రోహం చేసే ప్రయత్నం జరుగుతోందని కవిత ఆరోపణ

సింగరేణి టెండర్లపై విచారణ డిమాండ్ వెనుక పెద్దచేప ప్రయోజనాలు

గుంటనక్క మాటలను అనుసరించి కేటీఆర్ తప్పుదారి పట్టారని వ్యాఖ్య

దళిత నేతలను అవమానించేలా హరీశ్‌రావు వ్యాఖ్యలున్నాయని విమర్శ

ఏబీఎన్‌పై నిషేధం కాదు.. ప్రజలే బీఆర్ఎస్‌ను బ్యాన్ చేస్తారన్న కవిత



హైదరాబాద్, జనవరి 25 : బీఆర్ఎస్‌లోనే కొనసాగుతూ పార్టీ అధినేత కేసీఆర్‌కు ద్రోహం చేయాలనే కుట్ర జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. సింగరేణి టెండర్ల అంశాన్ని అడ్డం పెట్టుకుని గుంపు మేస్త్రికి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఓ నేత పార్టీకి లోపలే నష్టం చేస్తున్నారని విమర్శించారు. ఆ నేత మాటలను నమ్మి కేటీఆర్ కూడా గుడ్డిగా గుంతలో పడుతున్నారని అన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణిలో జరిగిన అన్ని టెండర్లు, కాంట్రాక్టులపై విచారణ జరపాలని బీఆర్ఎస్ నేతలు ఎందుకు డిమాండ్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. 2014 నుంచి విచారణ చేయాలని అడగడం అంటే బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే విచారణ కోరినట్లే కాదా? అని ప్రశ్నించారు. అయినా అదే డిమాండ్‌ను కేటీఆర్ కూడా చేయడం బాధాకరమన్నారు. సింగరేణిలో

(మిగతా 2వ పేజీలో)



## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి: హరీశ్

సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ

సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్

## నాంపల్లి మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా



నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా

ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం

షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ

బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి



నిద్రిస్తున్న హిందూ యువకుడి సజీవ దహనం..

## బంగ్లాదేశ్ లో మరో ఘోరం

మైనారిటీ హిందువులపై బంగ్లాదేశ్ లో ఆగని హింస

హిందూ యువకుడి షాపుకు నిప్పు పెట్టిన దుండగులు

యువకుడు చనిపోయాడని ధ నిర్ధారించుకున్నాకే అక్కడి నుంచి వెళ్లిపోయిన వైనం

## శుభాంశు శుక్లాకు అశోక చక్ర



# రాజ్యాంగంపై బీజేపీ బుల్డోజర్




లౌకికత్వం, ప్రజాస్వామ్య విలువలను ని కూల్చే ప్రయత్నమంటూ ఐద్వా విమర్శ

మహిళలకు అతిపెద్ద ముప్పు బీజేపీ ఆర్ఎస్ఎస్ నుంచేనని వ్యాఖ్య

గణతంత్ర దినోత్సవ సెల్యూట్ ప్రజల కోసం కాదన్న బృందాకారత్

మైక్రో ఫైనాన్స్ పేరుతో పేద మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపణ

హైదరాబాద్‌లో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా భారీ ర్యాలీ



# 131 మందికి పద్మ అవార్డులు

ప్రజా వ్యవహారాలు, సైన్స్, వైద్యం, సాహిత్యం, క్రీడలు తదితర విభాగాల్లో విశేష సేవలందించిన వారికి కేంద్రం గౌరవం దక్కింది. దేశానికి అసాధారణ సేవలందించిన వారికి ఇచ్చే పద్మవిభూషణ్ పురస్కారం ఈసారి బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్రసింగ్ దేవల్ (మహారాష్ట్ర), కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్‌లకు మరణానంతరం ప్రకటించారు. వీరితో పాటు ప్రజా వ్యవహారాల విభాగంలో కె.టి.థామస్ (కేరళ), కళల విభాగంలో ఎన్.రాజమ్ (ఉత్తరప్రదేశ్), సాహిత్యంవిద్య విభాగంలో పి.నారాయణన్ (కేరళ) ఈ అత్యున్నత గౌరవానికి ఎంపికయ్యారు. విశిష్ట సేవలకు ఇచ్చే పద్మభూషణ్ పురస్కారాల జాబితాలో ప్రముఖ గాయని అల్కా యాగ్నిక్, మలయాళ సినీ నటుడు మమ్ముట్టి, మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ, పారిశ్రామికవేత్త ఉదయ్ కోటక్, టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్, ప్రకటన రంగ ప్రముఖుడు పియూష్ పాండే వంటి వారు ఉన్నారు.

**తెలుగు రాష్ట్రాలకు పద్మ పంట**

ఈసారి పద్మ పురస్కారాల్లో తెలుగు రాష్ట్రాలకు విశేష గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్‌కు కళల విభాగంలో పద్మశ్రీ వరించింది. గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్ (కళలు), మరణానంతరం గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం) కూడా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డి (కళలు), వైద్య రంగంలో గూడూరు వెంకటరావు, పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి పద్మశ్రీ అందుకోనున్నారు. సైన్స్ విభాగంలో చంద్రమౌళి గడ్డమణుగు, కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్, కుమారస్వామి తంగరాజ్, పశుసంవర్ధక రంగంలో రామారెడ్డి మామిడి (మరణానంతరం) తెలంగాణకు కీర్తి తెచ్చారు. యూజీసీ మాజీ చైర్మన్, నల్గొండ జిల్లాకు చెందిన మామిడాల జగదీశ్ కుమార్‌కు సాహిత్యంవిద్య విభాగంలో పద్మశ్రీ లభించింది. క్రీడారంగంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్, హాకీ క్రీడాకారిణి సవితా పునియా పద్మశ్రీతో సత్కరించబడ్డారు. సినీ రంగం నుంచి బెంగాలీ నటుడు ప్రోసెన్‌జిత్ ఛటర్జీ, మరణానంతరం నటుడు సతీష్ షా, అనిల్ కుమార్ రస్తోగి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. పద్మ అవార్డుల ప్రదానోత్సవం మార్చి లేదా ఏప్రిల్‌లో రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు గ్రహీతలు పురస్కారాలు అందుకోనున్నారు.

# బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలే సింగరేణి రగడకు కారణం

కాంగ్రెస్ వాటాలు తేలలేదని గుంటనక్క ఆరోపిస్తున్నారని, కానీ అసలు తన వాటాలే తేలకపోవడంతోనే అలా మాట్లాడుతున్నారని కవిత విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సింగరేణిలో ఎక్సెస్‌కు టెండర్లు పోలేదని చెప్పడం అబద్ధమని, అప్పట్లో దాదాపు 25 టెండర్లు పూర్తయ్యాయని, వాటిలో కొన్ని 16 నుంచి 8 శాతం వరకు అధిక ధరలకు కేటాయించారని ఆరోపించారు. సృజన్‌రెడ్డికి బీఆర్ఎస్ పాలనలోనే సింగరేణి పరిధిలో రెండు కాంట్రాక్టులు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పట్లో ఆయన సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది అన్న విషయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. చిన్నచేపగా చూపిస్తూ పెద్ద సంస్థకు రూ.25 వేల కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు గుంటనక్క ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణిపై రూ.25 వేల కోట్ల అప్పు పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అది రూ.50 వేల కోట్లకు చేరిందని చెప్పారు.

**దళితులను అవమానించే వ్యాఖ్యలు**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లేఖ రాయనని, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికే రాస్తానని హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు దళిత వర్గాలను అవమానించడమేనని కవిత ఆరోపించారు. కేంద్ర మంత్రికి లేఖ రాయగానే వెంటనే కమిటీ వేయడంలో కుట్ర దాగి ఉందని అన్నారు. ఏజీఎం స్థాయి అధికారితో కమిటీ వేస్తే ఎండీని ఎలా ప్రశ్నిస్తారని ప్రశ్నించారు. జాగృతి తరఫున భట్టి విక్రమార్కకు పలు ప్రతిపాదనలతో లేఖ రాస్తామని, నైనీ బ్లాక్‌ను పరిశీలించేందుకు ప్రత్యేక బృందం వెళ్లనుందని తెలిపారు.

**మీడియాపై ద్వంద్వ వైఖరి**

కేటీఆర్‌పై కథనాలు వచ్చినప్పుడు చానెల్‌లపై దాడులు జరిగాయని, అదే దళిత మహిళపై కథనాలు ప్రసారం అయితే జర్నలిస్టులకు మద్దతు ఇచ్చారని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌కు కేటీఆర్‌కు ఒక నీతి, మహిళలకు మరో నీతా? అని ప్రశ్నించారు. నిబంధనలు ఉల్లంఘించిన యూట్యూబ్ చానెల్‌లను గత ప్రభుత్వం అరెస్ట్ చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం శాటిలైట్ చానెల్‌లపై కూడా చర్యలు తీసుకుందని చెప్పారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చానెల్‌పై బీఆర్ఎస్ నిషేధం విధించిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆ చానెల్‌ను బ్యాన్ చేయడం కాదు కానీ, త్వరలోనే ప్రజలే బీఆర్ఎస్‌ను బ్యాన్ చేస్తారని కవిత వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ అంశం జోక్‌గా మారిందని, మునిసిపల్ ఎన్నికల కోసమే ప్రభుత్వం డ్రామా చేస్తోందని విమర్శించారు.

**కాంగ్రెస్‌లో చేరే ప్రశ్నే లేదు**

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, తెలంగాణలో గెలిచే పార్టీ జాగృతేనని కవిత అన్నారు. ఓడిపోయే పార్టీలోకి వెళ్లాల్సిన అవసరం తనకు లేదన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని అడిగితే వద్దని చెప్పానన్న టీపీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మహేశ్‌గౌడ్ జాగృతిలోకి వస్తే జాతీయ కన్వీనర్‌గా బాధ్యతలు ఇస్తామని ఆహ్వానించారు.

# రాజ్యాంగంపై బీజేపీ బుల్డోజర్

**లౌకికత్వం, ప్రజాస్వామ్య విలువలను కూల్చే ప్రయత్నమంటూ ఐద్వా విమర్శ**

**మహిళలకు అతిపెద్ద ముప్పు బీజేపీఆర్ఎస్ఎస్ నుంచేనని వ్యాఖ్య**

**గణతంత్ర దినోత్సవ సెల్యూట్ ప్రజల కోసం కాదన్న బృందాకారత్**

**మైక్రో ఫైనాన్స్ పేరుతో పేద మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపణ**

**హైదరాబాద్‌లో ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా భారీ ర్యాలీ**




హైదరాబాద్, జనవరి 26 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ లౌకికత్వం, ప్రజాస్వామ్యం, సమానత్వం వంటి మౌలిక విలువలపై బుల్డోజర్ నడుపుతోందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ ప్యాట్రన్ బృందాకారత్ తీవ్రంగా విమర్శించారు. దేశానికి అతిపెద్ద ప్రమాదం బీజేపీ, ఆర్ఎస్ఎసేనని ఆమె వ్యాఖ్యానించారు. నగరంలోని బస్‌భవన్ మైదానంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో బృందాకారత్ మాట్లాడుతూ.. రాజ్యాంగం హామీ ఇచ్చిన లౌకికత, ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం వ్యవస్థాగతంగా ధ్వంసం చేస్తోందని అన్నారు. అధికార బలంతో ప్రజల హక్కులను తొక్కేస్తోందని విమర్శించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఇండియా గేట్ వద్ద తీసుకునే సెల్యూట్ రాజ్యాంగం కోసం కాదని, ప్రజల కోసం కూడా కాదని ఆమె ఆరోపించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్ఎస్ఎస్ ఆలోచనలకే ఆ సెల్యూట్ అంకితమవుతుందని ధ్వజమెత్తారు. మహిళల భద్రత, హక్కుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. దేశంలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ వాటన్నింటికన్నా ప్రమాదకరంగా రాజ్యాంగానికి ఏర్పడుతున్న ముప్పే అత్యంత ఆందోళన కలిగిస్తోందని బృందాకారత్ అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మహిళా ఉద్యమాల ప్రధాన లక్ష్యమని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ఐద్వా ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే ప్రయత్నాలు పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**మహిళలను అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారు**

ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే మాట్లాడుతూ.. దేశంలోని పేద మహిళలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పనిలేని పరిస్థితుల్లో కుటుంబాన్ని ఎలా పోషించాలన్న ప్రశ్నను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల డిపాజిట్లను మైక్రో ఫైనాన్స్ సంస్థలకు మళ్లించి, అవే సంస్థలు పేద మహిళలకు అధిక వడ్డీతో రుణాలు ఇస్తున్నాయని ఆరోపించారు. వడ్డీలు చెల్లించలేక అనేక మంది మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల మహిళల అభివృద్ధి వెనక్కి వెళుతోందన్నారు. మహిళా అక్షరాస్యత గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు. ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుభాషిణి మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో మహిళల జీవన స్థితిగతులు మరింత దిగజారుతున్నాయని విమర్శించారు. ఈ బహిరంగ సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి ప్రసంగించారు. బహిరంగ సభకు ముందు ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఐద్వా 14వ జాతీయ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు రాజకీయ, సామాజిక అంశాలపై తీర్మానాలు చేశారు. జాతీయ మహాసభల ప్రారంభ కార్యక్రమాన్ని ప్రముఖ నటి, స్క్రీన్ రైటర్ రోహిణి మొల్లెటి ప్రారంభించగా, ప్రొఫెసర్ శాంతసిన్హా హాజరైన ప్రతినిధులకు స్వాగతం పలికారు. అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి చిక్కడపల్లి మీదుగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు ఎర్రజెండాలతో మహిళలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు తావులేదు

**సంస్థను రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాలని కిషన్‌రెడ్డి వ్యాఖ్య**

**విదేశీ బొగ్గు దిగుమతులు తగ్గించడమే కేంద్ర లక్ష్యమన్న మంత్రి**

**కార్మికులకు లాభాలు అందాలన్నదే మోదీ ఆలోచన అని స్పష్టం**

**లెఫ్ట్ పార్టీల విమర్శలు ఉనికి కోసమేనని ఆరోపణ**

**పీవీకే5 గనిలో కార్మికులతో ఆత్మీయ సమావేశం**



రుద్రంపూర్, జనవరి 26 : సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సంస్థ ప్రైవేటీకరణపై జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన తేల్చిచెప్పారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్‌లోని పీవీకే5 భూగర్భ గనిలో కార్మికులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇల్లెందు క్లబ్‌లో కార్మిక సంఘాలు, బీఎంఎస్ నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్న సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి లాభాలు ముందుగా కార్మికులకు అందాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనా విధానమని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో సుమారు 74 శాతం సింగరేణి బొగ్గుపైనే ఆధారపడి ఉందని, అనేక పరిశ్రమలు కూడా ఈ సంస్థపై ఆధారపడి నడుస్తున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థను రాజకీయాలకు అతీతంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి సూచించారు. దేశానికి ప్రతి సంవత్సరం విదేశాల నుంచి సుమారు రూ.700 కోట్ల విలువైన బొగ్గు దిగుమతి అవుతోందని, దీన్ని తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బొగ్గు నాణ్యతను మెరుగుపరిస్తే దిగుమతులు తగ్గి, భవిష్యత్తులో ఎగుమతులకు కూడా అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, హైపవర్ వేతనాలు అందేలా కృషి చేస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. సంస్థకు రావాల్సిన బకాయిల వసూలు, కొత్త గనుల ప్రారంభం, ఉపాధి అవకాశాల విస్తరణపై కేంద్రం దృష్టి సారిస్తుందని చెప్పారు. సింగరేణి అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను చేపడతామని హామీ ఇచ్చారు. తెలంగాణలో లెఫ్ట్ పార్టీలు తమ ఉనికిని చాటుకునేందుకే సింగరేణి అంశంపై విమర్శలు చేస్తున్నాయని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఒకప్పుడు 50 సీట్ల వరకు గెలిచిన లెఫ్ట్ పార్టీలు నేడు ఇతర పార్టీలపై ఆధారపడి ఒకటి, రెండు సీట్లకే పరిమితమయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను రెండు తోడు దొంగలుగా ఆయన అభివర్ణించారు. సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తున్నారంటూ రాష్ట్ర ప్రభుత్వంపై కూడా మంత్రి విమర్శలు గుప్పించారు. కార్మికుల సొమ్మును ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేసే అధికారం ముఖ్యమంత్రికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాలే కేంద్ర ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ కృష్ణభాస్కర్, డైరెక్టర్ (పర్సనల్) గౌతం పోట్రు, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి అగ్నిప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**నాంపల్లి అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా**

**ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం**

**షాపు యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ**

**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి**

హైదరాబాద్‌లోని నాంపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నిన్న నాంపల్లి స్టేషన్ రోడ్డులోని బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ మాల్‌లో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రకటించిన నష్టపరిహారాన్ని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అగ్నిమాపక భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తేలిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి: హరీశ్

**సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ**

**సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్**

**సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ**

**అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ**

సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్‌ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

## శుభాంశు శుక్లాకు అశోక చక్ర

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో అడుగు పెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు ప్రభుత్వం అత్యున్నత సాహస పురస్కారం అశోక చక్రను ప్రకటించింది. ఎస్‌యూ30 ఎంకేఐ, మిగ్21, మిగ్ 29, జాగ్వార్, హాక్, డార్నియర్, ఏఎన్32 వంటి యుద్ధ విమానాలను నడిపిన శుక్లాకు 2 వేల గంటల ఫ్లయిట్ అనుభవముంది. శుక్లా గతేడాది జూన్‌లో యాగ్జియం4 మిషన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లి 18 రోజులు గడపడం తెలిసిందే. తొలిసారిగా 1984లో రష్యా సూయుజ్ మిషన్‌లో రాకేశ్ శర్మ రూపంలో భారత వ్యోమగామి అంతరిక్షంలోకి వెళ్లగా..41 ఏళ్ల తర్వాత శుభాంశు ఆ ఘనత సాధించి రికార్డు నెలకొల్పారు. తాజాగా, రాష్ట్రపతి ముర్ము ప్రకటించిన 70 మంది సాహస అవార్డు గ్రహీతల్లో ఆయన కూడా ఉన్నారు. వీరి ఆరుగురికి మరణానంతరం పురస్కారం ప్రకటించారు. మేజర్ అర్షదీప్‌సింగ్, గ్రూప్ కెప్టెన్ బాలకృష్ణన్ నాయర్, నాయబ్ సుబేదార్ డోలేశ్వర్ సుబ్బాకు కీర్తిచక్ర ప్రకటించారు.

## నిద్రిస్తున్న హిందూ యువకుడి సజీవ దహనం.. బంగ్లాదేశ్ లో మరో ఘోరం

**మైనారిటీ హిందువులపై బంగ్లాదేశ్ లో ఆగని హింస**

**హిందూ యువకుడి షాపుకు నిప్పు పెట్టిన దుండగులు**

బంగ్లాదేశ్ లో మరో ఘోరం చోటుచేసుకుంది. ఓ హిందూ యువకుడిని దుండగులు సజీవ దహనం చేశారు. శుక్రవారం రాత్రి నార్సింగ్ది ప్రాంతంలోని ఓ షాపులో చంచల్ భౌమిక్ (23) అనే యువకుడు నిద్రిస్తుండగా దుండగులు దాడి చేశారు. షాపు షట్టర్ మూసేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటల వేడికి నిద్రలో నుంచి లేచిన చంచల్ బయటపడేందుకు విఫలయత్నం చేశాడు. చంచల్ మంటల్లో కాలి చనిపోయాడని నిర్ధారించుకున్నాకే దుండగులు అక్కడి నుంచి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**కుటుంబానికి చంచలే ఆధారం..**

చంచల్ భౌమిక్ తండ్రి చాలాకాలం క్రితమే చనిపోయాడు. తల్లితో పాటు ఇద్దరు సోదరులను చంచల్ తన కష్టంతో పోషిస్తున్నాడు. ఇందుకోసం నార్సింగ్ది ప్రాంతంలోని గ్యారేజీలో చంచల్ ఆరేళ్లుగా పనిచేస్తున్నాడు. కాగా, చంచల్ ను దుండగులు పథకం ప్రకారమే చంపేశారని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమ కుటుంబానికి ఉన్న ఒక్క ఆధారం కూడా పోయిందని చంచల్ తల్లి కన్నీటి పర్యంతమయ్యారు.



# మున్నూరు కాపుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## సికింద్రాబాద్‌లో ఘనంగా మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ, సర్పంచుల సన్మానం

సికింద్రాబాద్ (వాయిస్ టుడే) : మున్నూరు కాపుల అభ్యున్నతి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్స్?లో ఆదివారం డైరీ ఆవిష్కరణతో పాటు ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు,కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సభలో మాట్లాడిన కే. కేశవరావు మాట్లాడుతూ, గత 80 సంవత్సరాలుగా బీసీ బహుజనులకు రాజ్యాధికారం దక్కలేదని, అందరూ ఏకతాటిపై నిలబడి పోరాడితేనే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని అన్నారు. మున్నూరు కాపులు ముందుండి అన్ని కులాలను కలుపుకొని రాజకీయ అధికార దిశగా పయనించాలని సూచించారు.

వి. హనుమంతరావు మాట్లాడుతూ, సర్పంచులు అంచలంచలుగా ఎదిగి చట్టసభల వరకు చేరాలని, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో మున్నూరు కాపులు గెలిచేలా సర్పంచులు కృషి చేయాలన్నారు. కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు మాట్లాడుతూ, మున్నూరు కాపులు నీతి, నిజాయితీతో జీవించే కష్టజీవులని, కానీ హక్కుల విషయానికి వస్తే ఎంతవరకైనా పోరాడే తత్వం ఉన్నవారని అన్నారు. ఇప్పటికీ రాజకీయ అధికారానికి దూరంగా ఉండటానికి అనైక్యతే కారణమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మున్నూరు కాపు సర్పంచుల్లో ధైర్యాన్ని నింపేందుకే ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రానున్న రోజుల్లో మున్నూరు కాపులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపు భవన నిర్మాణానికి రూ. 10 కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ త్వరలోనే ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామని వెల్లడించారు.





మున్నూరు కాపు విద్యార్థులకు సరైన వసతిగృహాలు, విద్యా సదుపాయాలు లేకపోవడం వల్ల ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, వారి కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తెస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా మున్నూరు కాపుల హక్కుల సాధన కోసం పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యేల అనర్హత కేసలపై స్పందిస్తూ, తాను పోరాటాల నుంచే వచ్చిన వ్యక్తినని, అవసరమైతే మరోసారి పోరాటానికి సిద్ధమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రకాష్, రుద్ర సంతోష్, మిద్దెల జితేందర్, హజారి రమేష్, పుట్టం పురు షోత్తం రావు, మంగళారపు లక్ష్మణ్, అల్లం భాస్కర్, , సత్తు మల్లేష్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బుక్క వేణుగోపాల్, ఈసంపల్లి వెంకన్న, పెద్ది పెంటయ్య, కంచి సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బండి పద్మతో పాటు డైరీ కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, మహిళా సోదరీమణులు, సర్పంచులు పెద్ద ఎత్తునపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవలు



కుత్బుల్లాపూర్ జనవరి 25 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ మరియు మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ జనవరి 25(వాయిస్ టుడే): 125 - గాజులరామారం డివిజన్ శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ జగన్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవాలయ 26వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, భాస్కర్ , శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కార్తీక్. చందు, చరణ్, భాను, భవన్, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, మక్సూద్ అలీ, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హైద్రాబాద్ (వాయిస్ టుడే):శ్రీ ఆర్కే హాస్పిటల్ చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం సంగెం గ్రామంలో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు గ్రామ ప్రజలకు డాక్టర్ బీపీ షుగర్ థైరాయిడ్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు మరియు వాటి నివారణకు తీసుకొని వలసిన తగు జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు గ్రామ సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, ఉప సర్పంచ్ పొట్ట శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి విచ్చేసి గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 200 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ తెలియజేశారు.




## క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 25( వాయిస్ టుడే): దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన "దుండిగల్ ప్రీమియర్ లీగ్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని, కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జనవరి 25( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.



## భక్తుల కొంగు బంగారమైన చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 25( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం గల అంగరంగ వైభవంగా జరుగుతున్న ప్రఖ్యాతగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో భాగంగా ముఖ్యమైన అమ్మవారి జాతర సందర్భంగా పూజ కార్యక్రమలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ గౌడ్ లి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పేదల కొంగుబంగారమైన ఆ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు కృప, కటాక్షాలు, చల్లని దీవెనలు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు,అనంతరం ఆలయ కమిటీ వారు లికూన శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణమంతా భారీ సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతుంది, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటూ,తమ మొక్కులను చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సభ్యులు బాలరాజు, ఇతర సభ్యులు మరియు స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 26 జనవరి 2026



## నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం : బి కే ఆర్

కుత్బుల్లాపూర్ జనవరి 25( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలలో ఉంటున్నటువంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ఏకైక లక్ష్యమని తెలియజేశారు ఇకనుంచి నియోజకవర్గంలో కూడా వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పండగ వెంకటేష్ శ్రీశైలం యాదవ్ సాధు యాదవ్ మహేష్ శివారెడ్డి గణేష్ నరసింహారెడ్డి జగన్ ముదిరాజ్ శివ గౌడ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్:జనవరి 25;( వాయిస్ టూ డే): అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం శివం రోడ్డులోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు తో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలీ కులస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్ కుమార్, ప్రధాన సలహాదారులు డాక్టర్ మార్తా రమేష్, చిలువేరు యాదగిరి, ఉపాధ్యక్షులు కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గంజి వెంకటరమణ, పెద్ద బొమ్మ మధుసూదన్, అంజాల విజయ్ కుమార్, కార్యదర్శి గంగిశెట్టి మల్లేష్, వనం రమణ, సభ్యులు ఆవుల రాములు, రాజేందర్ నాగుల, పులిపాటి శ్రీనివాస్, ఇడెం యాదగిరి, పెద్ద బొమ్మ దామోదర్, గోలి విశ్వనాథ్, పున్న రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ పోస్టర్ విడుదల

సికింద్రాబాద్ (వాయిస్ టుడే):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఓయూ శాఖ ఆధ్వర్యంలో స్క్రీన్ టైం టు ఆక్టివిటీ టైం అనే నినాదం తో నిర్వహించే ఖేలో భారత పోస్టర్ విడుదల చేసి విద్యారుతులతో బ్యాడ్మింటన్ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏబీవీపీ నేషనల్ ఖేలో భారత్ కో కన్వీనర్ హిమాన్ష సారస్వత్ మాట్లాడుతూ మన జీవితం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరం. క్రీడలు మన శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి.క్రీడలతో శరీరం దృఢంగా, క్రమశిక్షణ,



సహనం, నాయకత్వ లక్షణాలు అలవడతాయి. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం ఏర్పడుతుంది. ఇది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి సహాయపడుతుంది.నేటి కాలంలో పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకు ఎక్కువగా అలవాటు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో క్రీడలు వారికి మంచి మార్గనిర్దేశం చేస్తాయి. క్రీడల వల్ల దృష్టి కేంద్రీకరణ పెరుగుతుంది, చదువులో కూడా మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ పృథ్వీ ,స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజు,స్టేట్ కేలో భారత్ కో కన్వీనర్ శివశంకర్, స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ నరేందర్,ఉస్మానియా యూనివర్సిటీ ప్రెసిడెంట్ గెల్లు శేఖర్, యూనివర్సిటీ సెక్రటరీ మోక్షిత్, సిటీ జాయింట్ సెక్రటరీ దినేష్, అజయ్ తన్మై, విజయ్ సింగ్, వీరబాబు, మోహన్ బాబు, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో బ్లింకిట్ డెలివరీ బాయ్ దాడి.. సెక్యూరిటీ సిబ్బందికి గాయాలు

కూకట్ పల్లి;జనవరి 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ పరిధిలోని రెంబో విస్టాస్ ఫేజ్--2 వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. శనివారం 24న రాత్రి సుమారు 9:30 గంటలకు, బ్లింకిట్ డెలివరీ నిమిత్తం వచ్చిన వసీం ఖాన్ అనే వ్యక్తిని అపార్ట్మెంట్ ప్రధాన గేట్ వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది టోకెన్ చూపించాలని కోరారు. ఈ విషయమై డెలివరీ బాయ్ సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది పరిస్థితిని శాంతింపజేసి అతడిని పంపివేశారు. అనంతరం అతడు అపార్ట్మెంట్?లో డెలివరీ పూర్తి చేసి వెళ్లిపోయాడు. అయితే అర్ధరాత్రి సమయంలో తనతో పాటు మరికొంత మందిని తీసుకుని తిరిగి వచ్చిన వసీం ఖాన్, అపార్ట్మెంట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్న ఫైబర్ స్టిక్స్, సేఫ్టీ కాన్స్?తో కొట్టి సెక్యూరిటీ సిబ్బందికి గాయాలు చేశాడు. ఈ ఘటనపై సెక్యూరిటీ ఇన్చార్జి ఫిర్యాదు మేరకు కూకట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# ఓం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ ఉచిత ఆరోగ్య శిబిరం

### 600 మందికి పైగా లబ్ధి పొందిన మూసాపేట్ ప్రజలు

### – వ్యవస్థాపకుడు అంబటి శ్రీనివాస్



కూకట్‌పల్లి; జనవరి 25(వాయిస్ టుడే) : మానవ సేవే మాధవ సేవ అన్న నినాదంతో 2010 సంవత్సరంలో కేవలం 7 మంది సభ్యులతో ప్రారంభమైన ఓం ఛారిటబుల్ ట్రస్ట్ నేడు అంచెలంచెలుగా ఎదిగి సమాజంలో విశేషమైన గుర్తింపు సంపాదించుకుంది. అంబటి శ్రీనివాస్ (వ్యవస్థాపకుడు), అనంత రెడ్డి, జి.వి. రావు, త్రిలోక్ నాథ్, గౌరి శంకర్, జగన్ మోహన్ గౌడ్ మరియు సుదర్శన్ (ట్రస్టీలు)ల అంకితభావంతో ఈ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలను స్వంత నిధులతో నిరంతరం నిర్వహిస్తోంది.

ఈ ట్రస్ట్ ద్వారా ప్రతి వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, పాఠశాలలు--కళాశాల విద్యార్థులకు పుస్తకాలు మరియు విద్యాసామగ్రి పంపిణీ, వసతి గృహాల్లో నివసించే పేద విద్యార్థులకు దుప్పట్లు, కాస్మెటిక్స్ అందజేత, ఉచిత వైద్య శిబిరాలు, యోగా ద్వారా ఆరోగ్య అవగాహన వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మనసు గెలుచుకుంటోంది. ఈ క్రమంలో ఈ రోజు మూసాపేట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ ఉచిత ఆరోగ్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. అమోర్ మరియు ఆరాధ్య హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో దంత వైద్యం, చెవి--ముక్కు--గొంతు, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన



నిపుణ వైద్యులు పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని మన ప్రియతమ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించగా, మూసాపేట్ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన 600 మందికి పైగా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. పరీక్షలు ఫాస్టింగ్ మరియు పోస్ట్ లంచ్ అవసరమైనవిగా ఉండటంతో, శిబిరానికి వచ్చిన వారందరికీ ఆరోగ్యానికి మేలు చేసే మిల్లెట్లతో తయారు చేసిన పోషకాహారంను నిర్వాహకులు అందించడం విశేషం. సేవా భావంతో, నిస్వార్థంగా సాగుతున్న ఓం ఛారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభినందనలు తెలిపారు.



## మూసాపేట్ హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక కమిటీకి కీలక అడుగు

కూకట్‌పల్లి; జనవరి 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ పరిధిలోని మూసాపేట్ హిందూ స్మశాన వాటిక కమిటీ ఏర్పాటు అంశంపై మూసాపేట్?తో పాటు అనుబంధ బస్తీలకు చెందిన పెద్దలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు నేడు మూసాపేట్ కే.పి.యం గ్రౌండ్?లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్మశాన వాటిక నిర్వహణ, అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై లోతైన చర్చ జరిగింది. స్మశాన వాటికను సక్రమంగా, శాశ్వతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల సమన్వయంతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అలాగే కమిటీ ద్వారా ప్రభుత్వ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ మౌలిక సదుపాయాల లోపాలు, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, గ్రామ వాసులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలాల కబ్జాదారులకు హెచ్చరిక పార్కులు చెరువుల్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం: బండి రమేష్



కూకట్ పల్లి; జనవరి 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్?, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ప్రజాపయోగం కోసం కేటాయించిన ప్రతి గజం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ -- గోపాల్ నగర్లో కబ్జాకు గురైన సుమారు ఎకరం పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకున్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది నాయకులు, గుండాలు కలిసి పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి గదులు నిర్మించి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారని తెలిపారు. ఈ విషయాన్ని కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో, స్థానికులు బండి రమేష్ ను ఆశ్రయించారు. ఆయన వెంటనే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు తక్షణమే స్పందించి హైడ్రా చర్యలు చేపట్టి కబ్జాలను తొలగించి పార్కు స్థలాన్ని ఫెన్సింగ్?తో భద్రపరిచారు. దీంతో గోపాల్ నగర్ వాసుల్లో ఆనందం వ్యక్తమైంది. ఆదివారం పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బండి రమేష్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి, ప్రజా స్థలాన్ని కాపాడేందుకు అండగా నిలిచినందుకు అభినందించారు. అలాగే కాలనీలోని మౌలిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇదే సందర్భంగా 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్‌లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు కూడా కబ్జాకు గురయ్యాయని, వాటిని కూడా హైడ్రా సహాయంతో తిరిగి స్వాధీనం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై బండి రమేష్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు కెపిహెచ్బీ కాలనీ సిక్స్త్ ఫేజ్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును బండి రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వహణలో చొరవ చూపిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ వైస్ లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య, శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.





# కైతలాపూర్‌లో జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ అన్నదానం, హెల్త్ క్యాంప్

### ముఖ్యఅతిథిగా బండి రమేష్

### బస్తీ సమస్యలపై ప్రజలతో చర్చ

కూకట్‌పల్లి; జనవరి 25(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వసుంధర ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్ల తదితర సమస్యలను బస్తీ సభ్యులు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము మనోజ్ కుమార్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్--మల్కాజ్?గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్ పాల్గొన్నారు. అలాగే బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్?పతి, వెంకటేష్, సతీష్?తో పాటు యూత్ కాంగ్రెస్, ఎన్?ఎస్?యూఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మల్యాల మండల మున్నూరు కాపు సంఘం
# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**– గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులకు ఘన సన్మానం**

జగిత్యాల జిల్లా, మల్యాల: వాయిస్ టుడే జగిత్యాల జిల్లా మల్యాల మండల మున్నూరు కాపు (పటేల్) సంఘం అధ్యక్ష, కార్యవర్గ సమావేశం ఆదివారం జనవరి 25, 2026న మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల మండల మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు.

అనంతరం ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా గెలుపొందిన ముత్యంపేట గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి, లంబాడిపల్లె గ్రామ సర్పంచ్ మరాటి సంధ్యారాణి సతయ్య, మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకూర్తి తిరుపతి అలాగే ఉపసర్పంచులుగా ఎన్నికైన మానాల గ్రామానికి చెందిన ఎడిపెల్లి జమున తిరుపతి, రాజారాం గ్రామానికి చెందిన బక్కశెట్టి శ్రీనివాస్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మున్నూరు కాపు (పటేల్) ల ఐక్యత మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. పటేల్ల హక్కుల సాధన, సామాజిక-- రాజకీయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఎన్నికల్లో సాధించిన విజయాలను భవిష్యత్‌లో మరింత బలోపేతం చేసుకుని, అన్ని స్థాయిల్లో సంఘ బలాన్ని చాటాలని సూచించారు. మున్నూరు కాపు యువత, విద్యార్థుల అభివృద్ధి కోసం సంఘం తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, గ్రామాల మధ్య సమన్వయంతో ముందుకు సాగితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండలంలోని అన్ని గ్రామాల మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శరవేగంగా వేములవాడ తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి పనులు

**పనులను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, జనవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధిలో కీలకమైన తిప్పా పూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా రాజన్న భక్తులు వేములవాడ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండటం తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బ్రిడ్జి పనుల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆదివారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు.పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యత లో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ బ్రిడ్జి పూర్తయితే వేములవాడ పట్టణం లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడం తో పాటు, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభం గా మారనున్నాయి. అలాగే తిప్పాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

వేములవాడ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెర వేర్చుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 25 (వాయిస్ టుడే) : ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు. గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేసిన సమయంలో, ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన కార్యక్రమాలు, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా.. మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఆదివారం వేడుకలు నిర్వహించి, ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే 'విబిజి రాంజీ' చట్టం పై కాంగ్రెస్ అక్కసు

## బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మీనరసయ్య

సిరిసిల్ల; జనవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లో నూతన వి బి జి రాంజీ చట్టం తో కాంగ్రెస్ పాలకుల కమీషన్ల దందా కు కేంద్రం చెక్ పెట్టిందని. అందుకే విబిజి రాంజీ చట్టం పై ఆ పార్టీ నేతలు విషం గక్కుతున్నారు" అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య నిప్పులు చెరిగారు. సిరిసిల్ల లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యం లో నూతన చట్టం పైనిర్వహించిన కార్యశాల కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.

డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్‌తో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతోందని మధ్యలో నొక్కేయడానికి వీల్లేకపోవడంతోనే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 'దివాలాకోరు'రాజకీయాలు చేస్తోందని, పనిదినాలను 125 రోజులకు పెంచడమే కాకుండా, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదయనిగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.



80% అదనపు బడ్జెట్‌తో గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంతో గ్రామాలు వికసించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదా? అని ఆయన ప్రశ్నించారు. రఫేల్ నుంచి రామమందిరం వరకు దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవడమే అజెండాగా పెట్టుకున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేడు ప్రజల దృష్టిలో 'యాంటీ నేషనల్ కాంగ్రెస్'గా ముద్ర పడిందని ధ్వజమెత్తారు,వ్యవసాయ పని దినాల్లో 60 రోజుల పాటు పనులకు విరామం కల్పించడం తో అటు కూలీలకు అదనంగా వ్యవసాయ పనులు చేసుకునే అవకాశం కలగడం తో పాటు రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందని ఆయన వివరించారు.పని ప్రదేశాల్లోనే 'విబిజి రాంజీ' చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, మండల జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు సమావేశాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి పల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, లక్ష్మి అన్నాడి జలపతి రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మరియు కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## నీట్ సూపర్ స్పెషాలిటీ 2025లో అల్ ఇండియా 3వ ర్యాంక్

**ఉడుతల లిఖిత పటేల్‌కు ఘన సన్మానం**



వేములవాడ (రాజన్న సిరిసిల్ల జిల్లా): వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మున్నూరు కాపు బిడ్డ ఉడుతల లిఖిత పటేల్ నీట్ సూపర్ స్పెషాలిటీ--2025లో ఐవీ రెస్పిరేటరీ మెడిసిన్ గ్రూప్‌లో అల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించి జిల్లా గర్వకారణంగా నిలిచారు.ఉడుతల జగ్గయ్య మనుమరాలు, ఉడుతల వెంకన్న పటేల్ కూతురు అయిన లిఖిత పటేల్ సాధించిన ఈ అపూర్వ విజయం సందర్భంగా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఆత్మీయ ఘన సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. "లిఖిత పటేల్ ఎంతో కష్టపడి చదివి ఈ రోజు అల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించడం చాలా గొప్ప విషయం. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం తరపున ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో కూరగాయల మల్లేశం -- రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ రైతు సంఘం ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య -- జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, నామాల పోశెట్టి -- జిల్లా మున్నూరు కాపు పటేల్ వైస్ ప్రెసిడెంట్, కొండ కనకయ్య నర్సయ్య పటేల్, ముప్పిడి శ్రీనివాసు పటేల్ -- సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, మారం కుమార్ పటేల్ -- రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం జిల్లా యూత్ ప్రెసిడెంట్, ఈ కార్యక్రమంలో పలువురు కుల బాంధవ్యులు పాల్గొని లిఖిత పటేల్‌ను అభినందించారు. ఆమె విజయం యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

## బైంసా మున్సిపాలిటీ ఇంచార్జిగా జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 25 : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేక సమన్వయకర్తలను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు.ఈ క్రమంలో ముథోల్ నియోజకవర్గం భైంసా మున్సిపాలిటీకి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని ఇన్చార్జిగా నియమించారు.ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును వివరించి, పార్టీ ఆశయాలను బలంగా ప్రజల మధ్యకు తీసుకెళ్లేలా పూర్తి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.





## నేడు తిరంగా బైక్ ర్యాలీ

**ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి ఆధ్వర్యంలో ర్యాలీ**

మేడిపల్లి , వాయిస్ టుడే న్యూస్, జనవరి 25 : 26 జనవరి రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11:30 గంటలకు "తిరంగా బైక్ ర్యాలీ" ఉప్పల్ డిపో వద్ద ప్రారంభమవుతుంది. కావున ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని యువకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తుంగతుర్తి రవి, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.



## వైభవంగా గట్టు మైసమ్మ తల్లి జాతర

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్ జనవరి 25 : ప్రత్యేక పూజలొ పాల్గొన్న మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి. మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గట్టు మైసమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా మొదలైంది. ఈ సందర్భంగా గట్టు మైసమ్మ తల్లి ఆలయనికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మ వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం, శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి.



## మాన్‌కి బాత్ కార్యక్రమం

సిరిసిల్ల; జనవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో 106 బూత్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించి న "మాన్ కి బాత్" 130వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వా లక్ష్మీ నరసయ్య హాజరై "మాన్ కి బాత్ "కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కౌడిపల్లి గోపాల్ రెడ్డి,రాష్ట్ర జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు మరియు ప్రజా ప్రతినిధులు, బిజెపి సీనియర్ నాయకులు,మహిళలు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## రసాయన ఎరువులు వద్దు.. సేంద్రియ సాగు ముద్దు

**నేలను కాపాడుకుందాం, భావి తరాలకు ఆరోగ్యాన్ని అందిద్దాం."**

రాజన్న సిరిసిల్ల ,చందుర్తి 25 జనవరి (వాయిస్ టుడే) : చందుర్తి మండల కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య గారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన సాగుతో భూమి నిస్సారమవుతోందని, రైతులందరూ సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయం వైపు మొగ్గు చూపి లాభాలు గడించాలని కోరారు. మండల పరిసర గ్రామాల్లో ఉన్న రైతులు భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి నాణ్యతమైన వ్యవసాయాన్ని చేపట్టాలని కోరారు. అదేవిధంగా రైతులు అధిక శాతంలో యూరియా పొటాష్ వివిధ రకాల మందులు కలిపి చల్లడం కానీ పిచికారి చేయడం కానీ చేసి భూమి యొక్క సారాన్ని బలహీనపరచొద్దని కోరారు. మన తెలంగాణ రాష్ట్రంలో భూమిలో జింక్ శాతం తక్కువనందున జింకు ఖచ్చితంగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు అవగాహన కల్పించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ కుమార్ గారితో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల గ్రామ పరిసర రైతులు, అధికారులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి దేవస్థానం భీమేశ్వర స్వామి ఆలయం దర్శనం

వేములవాడ; జనవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో, నూతనం గా కన్ఫామ్ ఐఏఎస్ అధికారి గా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్ కుటుంబ సమేతంగా, తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనం అందజేశారు.అనంతరం ఆలయ కార్య నిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.



## సనాతన ధర్మమే మనకు శ్రీ రామ రక్ష;

**సెస్ చైర్మన్ చిక్కాల రామారావు**

వేములవాడ; జనవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో సనాతన ధర్మాన్ని ఆచరించిన వారికి అంతా శుభమే జరుగుతుందని,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు. అన్నారు. ఆధ్యాత్మికత ను పెంపొందిం చుకొని ఆందోళనలను దూరం చేసుకోవాల న్నారు.వేములవాడ మండలం అను పురం గ్రామం లో ఆదివారం అసర్ప నిజగురు ప్రభోద, శ్రీ మద్భగవగిత పుస్తకాల ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన.మాట్లాడుతూ రామాయణం, మహా భారతం లాంటి పుస్తకాలు మనల్ని సన్మార్గం వైపు నడిపిస్తాయన్నారు.దేశహితం కోసం, దేశ, ధర్మ రక్షణకు హిందూ సమాజాన్ని జాగృతం చేసేలా పుస్తకాలు రచించా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పుస్తక రచయిత మద్దెల భూమయ్, మానేరు స్వచ్చాంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ చింతోజు భాస్కర్, చింతోజు నారాయణలు పాల్గొన్నారు.?

## ఓపెన్ పోల్‌ని ఫార్వర్డ్, షేర్ చేయవద్దు; సిరిసిల్ల సీఐ

సిరిసిల్ల; జనవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కొందరు వ్యక్తులు రాబోయే మున్సిపల్ ఎన్నికల గురించి ఎటువంటి సర్వే చేయకుండానే తమ యొక్క సొంత అభిప్రాయాన్ని ఓపెన్ పోల్ గా ఫేస్బుక్, వాట్సాప్, పోస్ట్ చేస్తున్నారు.ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు రాబోయే ఎన్నికల గురించి ఎటువంటి సర్వే చేయా కుండా నే తమ యొక్క సొంత అభిప్రాయాన్ని ఓపెన్ పోల్ గా ఫేస్ బుక్, వాట్సప్ వంటి సోషల్ మీడియా లో వివిధ పార్టీల లలో కొందరి వ్యక్తుల పేర్లను పెట్టి గెలుస్తారు. ఓడుతారు అని పోస్టులు పెట్టుతున్నారు అట్టి పోస్టను ఎవరు కూడా ఫార్వార్డ్ చేయడం, షేర్ చేయడం వంటి పనులు చేయాకండి.అట్టి వ్యక్తులు సర్వే చేసారా లేదా వారి సొంత అభిప్రాయాన్ని పోస్ట్ చేసి ఉండవచ్చు దీని వలన వ్యక్తుల మద్య లేదా పార్టీల మద్య గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నది. కావున అటు వంటి సొంత ఓపెన్ పోల్ ని ఫార్వార్డ్, షేర్ చేయవద్దని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ తెలిపినారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్,జనవరి 25(వాయిస్ టుడే): పట్టణంలోని పాత మార్కెట్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి 9 వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గతంలో మాజీ మంత్రి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మా ప్రభుత్వం కొనసాగిస్తుంది.రాజకీయాలు అతీతంగా ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం, దాతలు పూజ కార్యక్రమాలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సమ్మక్క సారలమ్మ జాతర 28-31 మధ్య ఉన్నదున్న యాత్ర ఇక్కడ ఒకటో తారీకు కొనసాగిస్తుంది. సమ్మక్క సారలమ్మ రవాణా శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.ఉత్తర తెలంగాణ లోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ , ఆదిలాబాద్ లోని 51 కేంద్రాల నుండి బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.సమ్మక్క సారలమ్మ జాతర కోసం ఆర్టీసీ 4 వేల ఆర్టీసీ బస్సులు నడుపుతుంది.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం బద్రత అధికంగా ఉంటుంది.జాతరకి వెళ్ళే భక్తులు ఆర్టీసీ లో ప్రయాణం చేయండి.ఆర్టీసీ బస్సులు గద్దెల వరకు వెళ్లే అవకాశం కల్పించింది. జాతరకి వచ్చే పిల్లలు తప్పిపోకుండా ఉండడానికి పోలీస్ శాఖ క్యూ ఆర్ కోడ్ తీసుకొచ్చింది. అందరూ ఉపయోగించుకోవాలి.ఫోన్ ట్యాపింగ్ పై మా ప్రభుత్వం ఎవరిపై కక్ష పూరితంగా వ్యవహరించడం లేదు.చట్టం తన పని తాను చేసుకుపోతుంది.మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ లపై ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ప్రమేయం ఉండదు. లేదు.గతంలో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు మార్చుకున్నారు. ఇప్పుడు కూడా అలా జరుగుతుందని భావిస్తున్నారు.అలాంటి పరిస్థితి ఉండదు.నా హుస్నాబాద్ లో కూడా అలాంటి ప్రమేయం ఉంది.రిజర్వేషన్ ల విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల సహా ఎవరి ప్రమేయం ఉండదు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది.సెలెక్ట్ ఎలెక్ట్ ఎంపిక ద్వారా జరుగుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పని చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ పాల్గొన్నారు.



## మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన గంగుల

కరీంనగర్,జనవరి 25(వాయిస్ టుడే):నగరంలోని 45వ డివిజన్ మంకమ్మ తోటలోనీ రోడ్డు నంబర్ 4 లో 7 లక్షల రూపాయల సాధారణ నిధులతో 300 మీటర్ల మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు ఎమ్మెల్యే గంగుల సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేశ్, గుగ్గిళ్ళ జయశ్రీ - శ్రీనివాస్,మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు సౌకత్ అలీ, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్,సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ,నాయకులు మెతుకు సత్యం, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రతినిధులు వొడ్నాల రాజు, ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి,రవీందర్, శ్రీనివాస్,మిడిదొడ్డి నవీన్, నందెల్లి చిన్న,మహేష్ ,అంజలి, డివిజన్ వాసులు పాల్గొన్నారు.



## ఓటే మన వజ్రాయుధం

**హామ్ సంస్థ ధనపురి సాగర్**

కరీంనగర్,జనవరి 25(వాయిస్ టుడే): హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు 36వ డివిజన్ మారుతినగర్ లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడా వేయండి కానీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుక కావాలి అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేసిన తర్వాత సాగర్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించినటువంటి వజ్రాయుధం ఓటు.ఆ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుని నీతి నిజాయితీగా,సుపరిపాలన అందించే నాయకున్ని ఎన్నుకోవాలని. రాబోవు మున్సిపల్ ఎన్నికలలో మీ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని ఓటర్ శాతాన్ని పెంచాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్,తిరుపతి,ఉదయ్ దేవి శ్రీ ప్రసాద్,మెతుకు రజనీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు చింతల ప్రభాకర్,పోరెడ్డి శ్రీధర్,తోట అనిల్, కరుణాకర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలి: అంజన్ కుమార్



కరీంనగర్, జనవరి 25(వాయిస్ టుడే):మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ ముకరంపురలో కాంగ్రెస్ పార్టీ జెండా ను కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలించాలని నాయకులకు పిలుపునిచ్చారు.అలాగే ఏసి మెకానిక్ అసోసియేషన్ వారి డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచకొండ చక్రధర్ రావు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సోదరులు,అహ్మద్, మాజిద్ అలీ, హాజీ భయ్య ,రాజ్ కుమార్ , బొబ్బిలి విక్టర్,డివిజన్ వాసులు, పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై మీటింగ్ లా...! అనుమతులేలా ఇస్తారు..?

**బీజేపీ మండల అధ్యక్షుడు సుగర్తి జగదీశ్వర చారి**



కరీంనగర్,జనవరి 25(వాయిస్ టుడే):అల్గునూర్ రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడంపై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అభ్యంతరం వ్యక్తం చేసారు.అల్గునూర్ చౌరస్తాలో ప్రజలకు సంక్షేమ కోసం గానీ, రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయితే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగుతుంది.ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది.అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు. ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యులపై నమోదు చేయడం జరుగుతుంది.ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

**ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు**



కరీంనగర్,జనవరి25(వాయిస్ టుడే):జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలోవినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు.కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది,పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు.ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## మాజీ కార్పొరేటర్ జివి రమణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

కరీంనగర్,జనవరి25(వాయిస్ టుడే): పట్టణంలోని అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.డివిజన్లోని యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఈ క్రికెట్ పోటీలు నిర్వహించినట్టు ఉమారాణి వెంకటరమణ తెలిపారు.క్రీడల్లో గెలుపొందిన జట్టులను ప్రోత్సహించడానికి బహుమతులను కూడా అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# అల్గునూర్‌లో బీఆర్ఎస్‌కు దక్కా "గోపు" గెలుపు పక్కా

## బీఆర్ఎస్‌ను వీడిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్‌తో సహా పలువురు నేతలు

### కాంగ్రెస్ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



అల్గునూరు,జనవరి 25(వాయిస్ టుడే):కరీంనగర్ పురపాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూర్)లో బీఆర్ఎస్ పార్టీ కోలుకోలేని దక్కా తగిలింది.ఆ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ చల్లా రవీందర్ ,నీటి సంఘం మాజీ అధ్యక్షుడు,టెంపుల్ చైర్మన్ కంది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం కిష్టయ్యతోపాటు అనేక మంది గులాబీ నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అల్గునూర్ చౌరస్తాలో 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అల్గునూర్ అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెగించి కొట్లాడగలిగే సత్తాగల కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపు కోసం బేషరతుగా మద్దతించేందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఈ సందర్భంగా వారు నిర్ద్వంద్వంగా ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలప్పుడు తనను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన అల్గునూర్ ప్రజలు గోపు మల్లారెడ్డిని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.తన మాదిరిగానే రాజకీయాల్లో వెన్నంటి ఉంటున్న గోపు మల్లారెడ్డిని కూడా గెలిపించి కాంగ్రెస్ పార్టీని గౌరవించాలన్నారు. అల్గునూరు గ్రామంపైన,ప్రజలపైన తనకు ఎనలేని ప్రేమ ఉందని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, పార్టీ నాయకులు,కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే విషయంలో ఏ లోటు రానివ్వకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాల గురించి, సంక్షేమం, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.గత ఎన్నికల్లో హామీల మేరకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లలోపు వాడకం దారులకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ,సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు.అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించి ఆదరించాలని ఆయన కోరారు.గోపు మల్లారెడ్డి ఎప్పుడూ తన స్వార్థప్రయోజనాల కోసం కాకుండా ప్రజలహితం, గ్రామాభివృద్ధికి తపన పడుతుంటాడని,ఇందు కోసం పట్టుదలతో పనులు సాధించుకోగలుగుతాడని,పనుల సాధనలో గోపు మల్లారెడ్డి జగమొండిగా వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే నిరంతరం ఆరాటపడే గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. గోపు మల్లారెడ్డితో చాలా ఏళ్లుగా అనుబంధం ఉందని,ఎప్పుడూ తన కోసం కాకుండా ప్రజల కోసం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతుంటాడని పేర్కొన్నారు. ప్రజల కోసం పాటుపడే వ్యక్తిని గెలిపించుకుంటే సమస్యలు తీరుతాయన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన వద్దకు గోపు మల్లారెడ్డి పలుమార్లు వచ్చారని, ఇప్పటికే 50 లక్షలకు పైగా సుడా నుంచి నిధులు మంజూరు చేసినట్టు చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చెప్పారు. ప్రజల ఆప్యాయత, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల అభిప్రాయాల మేరకు గోపు మల్లారెడ్డి గెలుపు ఖాయమైందని ఆయన పేర్కొన్నారు.

8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి మాట్లాడుతూ అల్గునూరు ను మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేషన్ ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్టు చెప్పారు.తాను ఎప్పుడూ సొంత పనుల కోసం పాకులాడలేదని,గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూనే ఉన్నానన్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే మరింత అభివృద్ధిని చేసి చూపిస్తానన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది లక్ష్మినారాయణ రెడ్డి,పార్టీ నాయకులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్,ఒగ్గు దామోదర్,తుమ్మనపల్లి శ్రీనివాస రావు శ్రీగిరి రంగారావు,గువ్వ రాజేందర్ రెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి,గంకిడి లక్ష్మారెడ్డి,చింతల లక్ష్మారెడ్డి,అట్ల అనిల్,తొర్తి అరవింద్, ముంజ స్వాతి,కొమ్మ శ్రీనివాస్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి,బైర సంతోష్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబవుతున్న జగదాంబ తండాలోని బంగారు పోచమ్మ ఆలయం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జనవరి 25: మామడ మండలంలోని పరిమండల్ గ్రామం, జగదాంబ తాండలోనీ శ్రీ జగదాంబ దేవి (బంగారు పోచమ్మ) జాతర మహోత్సవాలు ఈ శనివారం నుండి సోమవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి వసంత్ రావు చిచిహన్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ ఆనందరావు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఈ ఆదివారం రోజున జెండా ఆవిష్కరణ, అమ్మవారి బోగ్, బలిపూజతో పాటు ప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పవిత్ర జాతరకు సమస్త హిందూ భక్తులు, గోర్ బంజారా సోదర--సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సమావేశం లో కోరడం జరిగింది.

## వెంకట్రామ్ నాయక్‌కు జాతీయ విద్యావేత్త అవార్డు






నాగార్జునసాగర్ జనవరి 25 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలంలోని పోతునూరు గ్రామంలోని పాఠశాల ప్రధానోధ్యాయులు వెంకట్రామ్ నాయక్ తన 28 సంవత్సరాల సర్వీసులో విద్యా రంగంలో మరియు సామాజిక సేవా రంగంలో అందించిన విశిష్టమైన సేవలకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రనికి చెందిన రెడ్వెల్ స్వచ్ఛంద సంస్థ జాతీయ విద్యావేత్త అవార్డు అందించటం జరిగింది. విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం, నాణ్యమైన విద్యా అందిస్తూ, బడి ఈడు పిల్లల్ని బడిలో ఉండేటట్లు చూస్తూ, బాల కార్మికులు లేకుండా చూస్తూ, బాల్య వివాహాలు చేయకుండ ప్రజలను చైతన్య పరుస్తూ విద్యాభివృద్ధికి, బాలిక సాధికారత కోసం తన వంతుగా కృషి చేస్తున్నందున గుర్తించిన సంస్థ వెంకట్రామ్ నాయక్ కి అవార్డు, జ్ఞాపిక, మెడల్ తో అభినందనలు తెలియచేశారు. వెంకట్రామ్ నాయక్ విద్యా, సామాజిక సేవా రంగాలలో చేస్తున్న క్రుషికి గతంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక అవార్డులు ప్రశంసాలు అందుకోవడం విశేషం.ఈ సందర్భంగా బంధుమిత్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంకట్రామ్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియచేశారు.

## దశాబ్ద కాలం గడిచిన రైతులకు అందని భూ నష్టపరిహారం



రాజన్న సిరిసిల్ల,కోనరావుపేట: 25 జనవరి : కోనరావుపేట మండలం గోవిందరావుపేట గ్రామం లచ్చపేట ట్యాంక్ లోని భూ నష్టపరిహారం కోసం రైతు వాసిలాల్ మాట్లాడుతూ అభివృద్ధి పేరిట ప్రభుత్వం భూములైతే తీసుకుంది కానీ, ఆ భూమిని నమ్ముకున్న రైతును మాత్రం నడిరోడ్డున పడేసింది. ప్రాజెక్టు దాదాపు గా 80% పూర్తయి దశాబ్దం గడుస్తున్నా.. నేటికీ రైతులకు భూ నష్టపరిహారం ఇవ్వలేదు. ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. భూమి ఫారెస్ట్ లో ఉంది అనే నెపంతో భూ నష్టపరిహారం ఇవ్వడం లేదు వాస్తవానికి మాకు పట్టాలు ఉన్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు నష్ట పరిహారం ఇవ్వాలని కేవలం హామీలతో కాలం వెళ్లదీయడం కాకుండా, క్షేత్రస్థాయిలో తమకు న్యాయం జరగాలని లచ్చపేట ట్యాంక్ లోని భూమి నష్టం పోతున్న రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సారంగాపూర్ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జనవరి 25: ఆదివారం రోజున భారత ఎన్నికల మరియు రాష్ట్ర ఎన్నికల సూచనల మేరకు నిర్మల్ జిల్లా లోని సారంగాపూర్ మండలం లోని సారంగాపూర్ మండల కేంద్రం లో మరియు సారంగాపూర్ గ్రామం లో జాతీయ ఓటరు దినోత్సవంను సారంగాపూర్ తహసీల్దార్ ఎమ్మార్వో సంధ్య రాణి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు (మై ఓట్) దినోత్సవంను నిర్వహించినరు. మండలంలోని అన్ని గ్రామలలో 18 సంవత్సరలు నిండిన యువతి యూవకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కునేరు భూమన్న,ఉప తహసీల్దార్ రవీందర్ సారంగాపూర్ మండలసర్వేయర్ యోహాను తహసీల్దార్ సిబ్బంది భారతి పద్మ,సౌజన్య,స్వప్న,సుమన్ వినీత్ మండల ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఆహార భద్రతాధికారి శరత్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 25: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని చిన్న పెద్ద ఆహార వ్యాపార సంస్థలకు ఫోన్ ద్వారా కొంతమంది వ్యక్తులు తమను ఆహార భద్రత శాఖకు చెందిన అధికారులుగా పరిచయం చేసుకుని అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా ఆహార భద్రత శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక వ్యక్తి తనను "ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ విక్రమ్ నాయుడు"గా పరిచయం చేసుకుంటూ మొబైల్ నంబర్ 8886397761 నుండి ఆహార వ్యాపారదారులకు ఫోన్ చేసి డబ్బులు కోరుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తికి ఆహార భద్రత శాఖతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలియజేశారు. అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఇలాంటి ఫోన్ కాల్స్?ను నమ్మవద్దని, ఫోన్, యూపీఐ లేదా నగదు రూపంలో ఎవరికి కూడా డబ్బులు చెల్లించవద్దని జిల్లా ఆహార భద్రత శాఖ సూచిస్తోంది. అధికారుల పేరుతో డబ్బులు అడగడం పూర్తిగా మోసంగా భావించాల్సిందిగా తెలియజేశారు. ఆహార భద్రత శాఖకు సంబంధించిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు ఫీజులు కేవలం అధికారిక విధానంలో మాత్రమే వసూలు చేయబడతాయని, వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా ఎలాంటి చెల్లింపులు ఉండవని మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ ఫోన్ కాల్స్ లేదా మోసపూరిత ప్రయత్నాలు ఎదురైనట్లయితే వెంటనే జిల్లా ఆహార భద్రత శాఖ, పాల్వంచలోని ఐడీఓసీ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎఫ్-3 వద్ద సమాచారం అందించాలని వ్యాపారదారులకు జిల్లా ఆహార భద్రతాధికారి శరత్ తెలిపారు.



## బ్లూ బెల్స్ పాఠశాలలో యూలో టెక్కీ రోబోటిక్స్ మరియు స్కిల్ దర్బార్ ప్రాజెక్టుల ప్రదర్శన

కరీంనగర్,జనవరి25(వాయిస్ టుడే):పట్టణంలోని హనుమాన్ నగర్?లో బ్లూ బెల్స్ పాఠశాలలో యూలో టెక్కీ,రోబోటిక్స్ మరియు స్కిల్ దర్బార్ ప్రాజెక్టుల ప్రదర్శన అత్యంత విజయవంతంగా నిర్వహించారు.గత రెండు విద్యా సంవత్సరాలుగా కంప్యూటర్ సబ్జెక్టులో భాగంగా కంప్యూటర్ సైన్స్‌ను పాఠ్యాంశంగా చేర్చి, విద్యార్థులకు రోబోటిక్స్ మరియు కోడింగ్ ప్రోగ్రామ్‌లపై శిక్షణ ఇస్తున్నారు.ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ కార్యక్రమం ద్వారా కోడింగ్,రోబోటిక్స్‌పై ప్రాథమిక అవగాహనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 350 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు.రోబోటిక్స్ విభాగంలో రోప్ కార్, లైన్ ఫాలోవర్,ఆబ్జెక్ట్ డిటెక్షన్, సర్వో స్వీప్,మాన్యువల్ బూమ్ బారియర్, ఆటోమేటిక్ నైట్‌లి లాంప్ వంటి ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.కోడింగ్ విభాగంలో పైథాన్, ఎచ్ టీ ఏం ఎల్, ఇంటర్నెట్ సేఫ్టీ,ఆటోమేటిక్ రెయిన్ షీల్డ్, క్యాలిక్యులేటర్, ఎర్త్ అరౌండ్ ది సన్, బర్త్‌డే కేక్, ఫ్లాగ్ బుక్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అలాగే స్కిల్ దర్బార్‌లో డిజిటల్ స్టోరీ టెల్లింగ్, ఈకో ఫ్రెండ్లీ పేపర్ బ్యాగ్ వంటి ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్వాలిటీ కోఆర్డినేటర్ కె. అశోక్ రెడ్డి,తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రీజినల్ మేనేజర్ ఫిరోజ్ ఖాన్,యులిప్స్ రీజినల్ హెడ్ సుప్రియా,కుడాలి శ్రీనివాస్, బి. సురేందర్ రెడ్డి, ప్రకాష్,పద్మజ, అలెగ్జాండర్, షోయబ్,విజయ్, సుప్రియ హాజరయ్యారు.యూలో టెక్కీ ప్రతినిధులు మరియు పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునీత మనోహర్ రెడ్డి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు,మొబైల్ యాప్ డెవలప్‌మెంట్,కోడింగ్ వంటి నైపుణ్యాలను విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే నేర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నూతన ఆలోచన శక్తి, సృజనాత్మకత మరియు ఆవిష్కరణ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్

కరీంనగర్,జనవరి25(వాయిస్ టుడే):ప్రజాస్వామ్య దేశంలో సామాన్య పౌరుడి ఆయుధం ఓటుహక్కు అని ఎన్నికల వేళ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రతి ఓటు ఎంతో కీలకమైందని అన్నారు. ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మరింతగాపరిడవిల్లుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఉత్తమ సేవలు అందించిన ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు,టెక్నికల్ మేనేజర్లు,బీఎల్వోలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు.పలువురు సీనియర్ సిటిజన్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు పలు ప్రదర్శనలు ఇచ్చారు.జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఈ ర్యాలీని ప్రారంభించారు.ఓటును మించి ఏది లేదు- నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ర్యాలీ తీశారు.కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు,స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,డీవైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా యువజన అధికారి రాంబాబు పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, జనవరి25(వాయిస్ టుడే):చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధి మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చొప్పదండి పట్టణ కేంద్రంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యంకండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాల వల్లే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని,రాష్ట్ర అభివృద్ధికి నిధుల సేకరణతో పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుండటం వల్లే కాంగ్రెస్ పార్టీ పట్ల ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారు అన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-25 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఇరవై ఐదవ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ దాసరి నారాయణ రెడ్డి , దాసరి బక్కారెడ్డి , ఎర్రం రాంరెడ్డి , కల్వల భీమయ్య లకు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ భూమేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్ల భాగస్వామ్యం ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామంలోని ప్రతి పౌరుడికి గల అమూల్యమైన హక్కు అందుకే మీ ఓటు మీ భద్రత- మీ బాధ్యత- మీ ఓటు మీ హక్కు- మీ వాక్కు- మీ ఓటు అవినీతిపై వేటు అభివృద్ధికి చోటు - మీ ఓటు చూపుడు వేలితో తలరాతను మారుస్తుందని అవగాహన కల్పించడం జరిగింది. ఓటర్లు తో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, జిపిఓ సృజన, వార్డ్ మెంబర్ న్యాతరి అరవింద్, బిఎల్ఓ శ్రీలత,మాధవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం విద్యార్థులు

గన్నవరం : రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ గోగులముడి విజయ్ తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల శివారులో ఉన్న ఏకత్వ ఇంటర్నేషనల్ స్కూల్లో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 14 15 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తనపల్లి లో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి గన్నవరంలో ఉన్న శ్రీ మల్లికార్జున హై స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్న మానికొండ సాయి ప్రశాంత్ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. అలాగే బాలురు విభాగంలో చైతన్య స్కూల్లో చదువుతున్న కే హవిష్ రత్న కూడా ఎంపికైనట్లు తెలిపారు. అలాగే బాలికలు విభాగంలో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మానికొండ సాయి సత్య చిన్మాయి కూడా రాష్ట్రస్థాయి షూటింగ్ వాల్ పోటీగలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ కోచ్ రత్న శేఖర్, హనీష్ తదితరులు పాల్గొన్నారు.




## దౌల్తాబాద్ గ్రామంలో రెండవ రోజు కొనసాగుతున్న లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

సంగారెడ్డి ప్రతినిధి (వాయిస్ టుడే): హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలో శ్రీ భవాని సాహితి స్పటిక లింగేశ్వర స్వామి ఆలయం 14వ వార్షికోత్సవం రెండవ రోజు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావునర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. అదేవిధంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్నూర మండల ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని వారు ఆ స్వామిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మురళీధర్ యాదవ్ దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత నర్సింలు యాదవ్ మాజీ సర్పంచ్ వెంకటేశం హత్నూర మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి బిజెపి జిల్లా నాయకులు బిట్ల మహేష్ అన్నదాత బ్రాహ్మణగూడ సర్పంచ్ శోభ లింగం గౌడ్ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ నాయకులు పండుగ రవికుమార్ బి ఆర్ ఎస్ యువ నాయకులుశరత్ చంద్ర హత్నూర మండల్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ బిఆర్ఎస్ మాజీ మండల్ యువత అధ్యక్షులు మధు భవానిలింగేశ్వర స్వామి ఆశీస్సులు భక్తులందరిపై ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలిపారు జాతర ఉత్సవాలకు హత్నూర మండల ప్రజలు భారీ ఎత్తున వచ్చి విజయవంతం చేశారు.

## ఝరాసంగం ఎస్సీ--ఎస్టీ నూతన సర్పంచ్‌లకు శాలువాతో ఘన సన్మానం

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానం**

ఝరాసంగం జనవరి 25 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ--ఎస్టీ నూతన సర్పంచ్‌లకు ఆదివారం కమ్యూనిటీ హాల్ అంబేద్కర్ భవన్?లో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన సర్పంచ్‌లు వినోద్ బర్రాజ్, చింతల్?గట్టు శివరాజ్, అమృత్ రాజు, సుభాష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్. నర్సింలు, మాజీ సర్పంచ్ పెంటయ్య, శంకర్, రాయికోటి నర్సిములు, సంగన్న, కృష్ణ, అనిల్, మల్లేశం, నర్సిములు, శంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# చెంగిచెర్లలో పద్మశాలి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ




వాయిస్ టుడే న్యూస్,జనవరి 25 బోడుప్పల్ : చెంగిచెర్ల పద్మశాలి చేనేత సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొండపోచమ్మ దేవాలయం ఆవరణలో ఆదివారం పద్మశాలి నూతన సంవత్సరం ఆంగ్ల క్యాలెండర్--2026 ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం పద్మశాలి కుల బంధువుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఇప్పకాయల రమేష్ నేత మాట్లాడుతూ, పద్మశాలి సంప్రదాయాలు, చేనేత వృత్తి ప్రాధాన్యతను భావి తరాలకు తెలియజేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యక్షులు గుండ రవి నేత, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీధర్ నేత, కోశాధికారి సందు పట్ల ప్రసాద్ నేతతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొని సంఘ కార్యకలాపాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల పరిసర ప్రాంతాల వివిధ కాలనీలకు చెందిన పద్మశాలి కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు. సంఘ ఐక్యతకు, సామాజిక అవగాహనకు ఈ కార్యక్రమం దోహదపడిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.




## ముదిగొండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం భారీ ర్యాలీ, మానవహారం

**దేశ భవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉందని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

ముదిగొండ జనవరి 25 వాయిస్ టుడే: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన అంబేద్కర్ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది ఓటు హక్కు ఆవశ్యకతను చాటిచెప్పేలా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రధాన చడక్ వద్ద అందరూ కలిసి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉందని, కుల, మత, వర్గ విభేదాలకు తావులేకుండా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలని కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కల్యాణి, మండల రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## అఖిలభారత నిరసనదినం కరపత్రం విడుదల



తొర్రూరు, జనవరి 25 వాయిస్ టుడే : కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్నఅన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జనవరి 28న జిల్లా కేంద్రాలలో జరుగు అఖిలభారత నిరసన దినం కరపత్రాన్ని ఆదివారం తొర్రూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన మోడీ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తున్నారని అన్నారు కష్టజీవులైన కార్మిక వర్గం అసంఘటిత స్కీం వర్కర్లు వ్యవసాయ కూలీలు భూమిలేని పేద రైతులపై దాడికి దిగిందని అన్నారు. అందులో భాగంగా నూతన లేబర్ కోడ్స్,నూతన విత్తన,విద్యుత్ బిల్లులు,జిరాంజి చట్టం,అరావలి పర్వతాలు ధ్వంసానికి అనుమతి, ఓటు హక్కు హరింపు, మతపరమైన దాడులు ఇలా నేడు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలలో ముఖ్యమైనవి అని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జనవరి 28న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాలలో అఖిలభారత నిరసన దినంగా ఆందోళన నిర్వహించాలని పిలిపించిందని తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



రాయికల్( వాయిస్ టుడే): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో గత పది రోజులుగా జరుగుతున్న రాయికల్ లోకల్ టోర్నీ క్రికెట్ సీజన్ 5 ఫైనల్ మ్యాచ్ ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఫైనల్ లో వికే వారియర్స్,హై క్లిక్ జట్లు తలపడగా హోరా హోరిక జరిగిన క్రికెట్ మ్యాచ్ లో విజేతగా వికే వారియర్స్,రన్నర్ గా హై క్లిక్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి స్పాన్సర్ విశ్వశాంతి హై స్కూల్ మచ్చ గంగాధర్, ద్వితీయ బహుమతి స్పాన్సర్ శ్వేత ట్రేడర్స్ కాటిపల్లి రామిరెడ్డి, జట్ల స్పాన్సర్లు మచ్చ శేఖర్,హరీష్,సుంకే వంశీ, సురేష్,రాబ్బాని, శ్రావణ్, రోహిత్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు హరీష్,రాం కీ,కోల నరేష్,ఫైజల్ లు సహకరించారు.గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బత్తిని భూమయ్య, సితార రెస్టారెంట్ రాజేష్, కామెంటర్ కిరణ్, ఫసి , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు

ఝరాసంగం జనవరి 25 (వాయిస్ టుడే): ఝరాసంగం మండలం గంగాపూర్ గ్రామ సర్పంచ్ షాహదా బీ, ఉప సర్పంచ్ సుజాతతో పాటు పలువురు వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.జహిరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్?ల సమక్షంలో వీరు గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో వార్డ్ మెంబర్లు మొగలమ్మ, నాగలక్ష్మి, మలన్ బీతో పాటు గొల్ల యాదయ్య, బాబు మియా సంజీవ్ కుమార్, పాషా, గోరేమియా షకీల్, బస్వరాజ్, కిష్టప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, నరసింహ గౌడ్, తుమ్మన్పల్లి సర్పంచ్ సోహిల్, మాజీ సర్పంచ్?లు బస్వరాజ్ పటేల్, ప్రభు పటేల్, నాయకులు సత్యం ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్ పాటిల్, ఉమేష్ పాటిల్, నజీమ్ పటేల్, మస్తాన్, ధనరాజ్, సామెల్, బక్కప్ప, నర్సింలు, గొల్ల అంజయ్య, బీరప్ప రమేశ్, మోసిన్, గోపాల్, సురప్ప, బాబు రావు, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.




## నెల్సన్ మండేలా సేవారత్న అవార్డు గ్రహీత డా.జూపల్లి తిరుమల రావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-25 వాయిస్ టుడే: పెద్దపల్లి జిల్లా నర్సయ్య పల్లి వాసి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా చైర్మన్ గా, నర్సయ్య పల్లి సర్పంచ్ గా ఎన్నికైన డా. జూపల్లి తిరుమల రావు కు ఆదివారం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో ఆసియాన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ వారు నెల్సన్ మండేలా సేవా రత్న, హ్యూమానిటీరియన్ అవార్డును అనే రంగం పైన ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జూపల్లి తిరుమల రావు మాట్లాడుతూ తాను రాజకీయ రంగంలో సామాజిక సేవా కార్యక్రమాల లో అలాగే వ్యాపార రంగాల్లో చేసిన సేవలను, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందేలా పని చేసినందుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గుర్తించి నెల్సన్ మండేలా సేవా రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే తన సేవలను మెచ్చి సర్పంచ్ గా నన్ను ఎన్నుకున్న ప్రజలకు, పార్టీ పెద్దలకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఇంతటి గొప్ప అవార్డు అందించిన యూనివర్సిటీ, యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం

**ఓటర్లు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే**




హనుమకొండ, వాయిస్ టుడే: ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని డీఈఓ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,ఆర్డీవో రాథోడ్ రమేష్ తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, యువత,అధికారులు,వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ హనుమకొండ కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిదని,ప్రతి ఓటు ఎంతో విలువైనదని అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా పట్టణాల్లోని ఓటు కలిగిన విద్యార్థులు,యువత ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఓటు అనే ఆయుధాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యత ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతిక కళాకారులు గీతాలను ఆలపించారు.

నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అన్నారు. ఓటు హక్కు వినియోగంతోనే దేశ నిర్మాణం జరుగుతుందని ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి తెలిపారు. భారత ఎన్నికల సంఘం దేశంలోని యువత కోసం ప్రత్యేకంగా ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఎన్నికల్లో నైతిక బాధ్యతగా ఓటును వినియోగించుకునే విధంగా హక్కును కల్పిస్తుందన్నారు. దేశంలోని యువ ఓటర్లు.. ఓటర్లు మాత్రమే కాదని దేశ నిర్మాణంలో కీలక భాగస్వామ్యులు అని పేర్కొన్నారు. పౌరుల భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే తరాల మనుగడ,దేశ అభివృద్ధిని నిర్ణయించేది ఓటు హక్కు అని పేర్కొన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదని, అంతకుమించిన బాధ్యతగా భావించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మనదేశంలో అందరికీ సమానంగా ఓటు హక్కు లభించిందన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశోధించి మన దేశ రాజ్యాంగాన్ని మహనీయులు రూపొందించారని కానీ ఆశించిన స్థాయిలో ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని అన్నారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఎలక్షన్ల రోజు అనేది హాలిడే కాదు అని బాధ్యత గల పౌరులుగా ఎన్నికల రోజున ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తప్పనిసరిగా ఓటును వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు,కాజీపేట, హనుమకొండ తహసిల్దార్లు రాజు,రవీందర్ రెడ్డి,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్,ఇతర అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఝాన్సీ రెడ్డి

తొర్రూరు, జనవరి 25 (వాయిస్ టుడే): ములుగు జిల్లా మేడారం లోని ఆదివాసీ జాతర ప్రాంగణంలో వెలసిన సమ్మక్క--సారలమ్మ తల్లులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ముందుగా మేడారం బయలుదేరే మార్గమధ్యంలో ఉన్న ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేడారం చేరుకొని సమ్మక్క--సారలమ్మ తల్లులకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించి, అమ్మవార్లను భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మక్క--సారలమ్మ తల్లులు ఆదివాసీ ప్రజల ఆరాధ్య దేవతలేనని, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకలని పేర్కొన్నారు. తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పండుగగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, సంప్రదాయాలు, ఆదివాసీ సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈద్గా అభివృద్ధికీ కృషి చేస్తా..

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సీసీ రోడ్ పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాల జారీ చేసారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ,ఇక్బాల్ చౌదరి మజర్ అభిద్ అలీ లాయక్ అహ్మద్ సిరాజ్ ఆజాజ్ ఫార్రోక్ తదితరులు పాల్గోన్నారు.

## సప్త వాహనాలపై ఊరేగిన స్వర్ణగిరిశుడు... స్వర్ణగిరి క్షేత్రంలో ఘనంగా దివ్య విమాన రథోత్సవం

**భక్తుల గోవింద నామాలతో మారుమోగిన మానేపల్లి హిల్స్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు సప్త వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగిన శ్రీనివాసుడు..స్వర్ణగిరి దేవస్థానంలో రథ సప్తమి వేడుకలలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని సప్త వాహనాలు సూర్య ప్రభా వాహనం , చిన్న శేష వాహనం,గజవాహనం , హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం,చంద్ర ప్రభావాహనం, గరుడ వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా స్వర్ణగిరి శ్రీనివాసుడు ఆలయ పురవీధులలో వందలాది మంది భక్తుల గోవిందా నామాలను పటిస్తూ స్వామివారి పల్లకి సేవను మోసేందుకు అత్యంత ఉత్సాహాన్ని కనబరిచారు. రథసప్తమి వేడుకలలో చిన్నపిల్లలు కూచిపూడి భరతనాట్యం వంటి కార్యక్రమాలరతో ఆలయానికి విచ్చేసిన భక్తులను అలరించారు. మధ్యాహ్నం స్వామివారి నిత్యాన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు స్వామివారి నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి 8 గంటలకు స్వర్ణగిరి శ్రీనివాసుని దివ్య విమాన రథోత్సవం పై అధిరోహింప జేసి ఆలయ మాడవీధులలో శోభాయమానంగా ఊరేగించారు.

## కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం

**గవర్నర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):- బెస్ట్ ఎలక్టరల్ ప్రాక్టీస్ అవార్డు విభాగంలో అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి లో ఉత్తమ జిల్లా పురస్కారాన్ని రవీంద్రభారతిలో గవర్నర్ చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హనుమంత రావు అందుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి నిన్న శనివారం ప్రకటించారు. ఈరోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించిన ఎన్నికల అధికారులు,సిబ్బంది,ఎన్నికల నిర్వహణ లో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారికి కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమిష్టి కృషి వల్లనే మన జిల్లా కి ఈ అవార్డు దక్కిందని తెలిపారు.



## తాటి వనంలో తాటి కల్లు తాగిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలన్న

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ( వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో గౌడ్ అన్నలు తమ తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్డును మరమ్మతులు చేసిన సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్?, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ్ అన్నలు ఏర్పాటు చేసిన స్వాగతాన్ని స్వీకరించిన ఆయన, తాటి వనంలో సంప్రదాయ సురా పానకం (కల్లు)ను స్వీకరించారు. అనంతరం గౌడ్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధకబాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొంటూ, గౌడ్ అన్నల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ్ సంఘ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## ఝరాసంగం మండల కేంద్రంలో నూతన బోర్ల ప్రారంభం

**జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

ఝరాసంగం జనవరి 25 (వాయిస్ టుడే): ఝరసంఘం మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీలో కొనింటి రవి వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్లను గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్?లకు గ్రామ ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. గత ఎన్నో ఏళ్లుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో నూతన బోరుకు మోటార్ అమర్చి గ్రామానికి నీటి సరఫరా ప్రారంభించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, గ్రామ సర్పంచ్ వినోద్ బాల్ రాజ్, బొగ్గుల జగదీశ్వర్, ఉప సర్పంచ్ మమత అనిల్ పటేల్, మాలి పటేల్ సంతోష్ కుమార్, నాగేశ్వర్ సజ్జన్, మాలి పటేల్, ఎజాస్ బాబా, మాలి పటేల్ శ్రీనివాస్, తమ్మలి విజయ్ ప్రకాష్ సింగ్ కుమార్, మహమ్మద్ అజరు, గోపాల్ కుమారి, లక్ష్మీకాంత్, ఉమేష్, ఠాగూర్ సంజు, గాజుల కృష్ణ, జావిద్ (బూమ్ బూమ్), సద్దాం, మీడియా పింటు, దిగంబర్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరంగల్‌లో దళిత కార్యకర్తపై రాజకీయ కక్షసాధింపు

**పార్టీ కార్యకర్త సదాంత్‌కు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుంది**

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్**

హనుమకొండ, వాయిస్ టుడే: ఒక దళిత బిడ్డను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులకు గురిచేయడం అన్యాయమని,ఈ విషయంలో బాధితుడి హక్కులను కాపాడానికి పోరాడుతాం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్ తెలిపారు. వరంగల్ నగరానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు,దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్ పై అధికార పక్షం కక్షపూరితంగా వ్యవహరించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రంగా ఖండించారు. ఆదివారం బాధితుడు సదాంత్ రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్? మరియు దోమ రమేష్? లతో హైదరాబాద్ నందినగర్ లో కేటీఆర్ ను కలసి ప్రస్తుత పరిస్థితులను, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం మరియు మున్సిపల్ అధికారులు కలిసి తనను ఎలా ఇబ్బందులకు గురిచేస్తున్నారో వివరించారు. వరంగల్ భద్రకాళి ఆలయం సమీపంలోని ఒక ప్రైవేట్ స్థలంలో తాను నివాసం ఉంటూ వ్యాపారం కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అధికారులు ధ్వంసం చేశారని సదాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను క్రమం తప్పకుండా కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని,ట్రేడ్ లైసెన్స్ మరియు లీజ్ అగ్రిమెంట్ వంటి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ తెల్లవారుజామున 5:30 గంటలకే మూడు జెసిబిలతో వచ్చి అక్రమంగా కూల్చివేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో యాక్టివ్?గా ఉంటున్నందునే స్థానిక ఎమ్మెల్యే,మేయర్ ఒత్తిడితో అధికారులు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయన కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కార్యకర్తగా సదాంత్ కు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని..అధికారుల తీరుపై చట్టపరంగా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



## క్రీడలద్వారా మానసిక ఉల్లాసం

తొర్రూరు, జనవరి 25 వాయిస్ టుడే : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని యతీరాజరావు పార్క్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, సెక్రటరీ ఎ నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిగౌడ్ అన్నారు .శనివారం జనవరి 26 సందర్భంగా వాకర్ సభ్యులకు క్రీడా పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తూ వ్యక్తిగత వికాసానికి దోహదపడతాయని అన్నారు నిత్యం క్రీడలు ఆడటం మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం పెరుగుతుందని అన్నారు అనంతరం వాకర్ అసోసియేషన్ సభ్యులు మహిళలకు పురుషులకు కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, రన్నింగ్, స్పూన్ క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ క్రీడలకు ఏనగందుల శ్రీనివాస్ తమ సోదరుడైన సోమనారాయణ జ్ఞాపకార్థం షీల్డు బహుకరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుకె యాకన్న, మహేష్, మంగమ్మ, షీల్డ్ దాత శ్రీనివాస్, సలహాదరులు ఎంఈఓ బుచ్చయ్య, సోమేశ్వరరావు,బోడ బాలాజీ, రాయిశెట్టి వెంకన్న,కృపాకర్ రాజు, గజ్జెల వినోద్ రెడ్డి, మధు,బోలగాని మహేష్ ,రామన్న, భాస్కర్ రెడ్డి ,లక్ష్మి ,చైతన్య, షబానా తదితరులు పాల్గొన్నారు.